



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
జనవరి 18, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-





## అమల్లోకి హెచ్-1బీ వీసా కొత్త నిబంధనలు..

భారత టెకీలకు మరింత మేలు

హైదరాబాద్ యువకుడు సాయి వర్షిత్‌కు 8 ఏళ్ల జైలు

వైట్‌హౌసపై దాడి
యత్నం కేసు తీర్పు చెప్పిన అమెరికా కోర్టు

## ఏపీ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం

**అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం: చంద్రబాబు.. వేలాది కుటుంబాలకు కొత్త ఆశ: పవన్**

ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాల్లో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక స్థానం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించడంపై మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. 'విశాఖ ఉక్కు కర్మాగారానికి ఏపీ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంది. గురువారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో స్టీల్ ప్లాంట్‌కు రూ.10,000 కోట్లకు పైగా పెట్టుబడి మద్దతు ఇవ్వాలని నిర్ణయించాం. ఆత్మనిర్భర్ భారత్‌ను సాధించడంలో ఉక్కు రంగానికి ఉన్న ప్రాముఖ్యతను అర్థం చేసుకుని ఈ నిర్ణయం తీసుకున్నాం' అని మోదీ ట్వీట్ చేశారు.





# తెలంగాణలో సింగపూర్ తరహా విద్యా విధానం

**ఆ దేశ ఐటీఈతో స్కిల్స్ యూనివర్సిటీ ఒప్పందం**

**పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సిలబస్**

**పట్టా పొందగానే ఉద్యోగం దక్కేలా శిక్షణ**

**విద్యా విధానంలో విప్లవాత్మకమన్న సీఎం రేవంత్**

**ఐటీఈ ప్రతినిధులతో సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు భేటీ**

**సింగపూర్ విదేశాంగ శాఖ మంత్రితోనూ సమావేశం**

హైదరాబాద్, జనవరి 17 : కాలేజీలో చదువుతుండగానే విద్యార్థికి ఉద్యోగావకాశం సిద్ధంగా ఉండే విద్యా విధానాన్ని తెలంగాణలో అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సింగపూర్‌లో ప్రభుత్వ అధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ)లో ఈ విధానం అమల్లో ఉందని, దీనిని రాష్ట్రంలోని సాంకేతిక విద్యాసంస్థల్లో అమలు చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో

(మిగతా 2వ పేజీలో)



# రాష్ట్రంలో దోపిడీ ముఠా తిరుగుతోంది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..

రేవంత్ ఏర్పాటు చేసిన
ఈ ముఠా కంపెనీలను బ్లాక్‌మెయిల్ చేస్తోంది

అక్రమ వసూళ్లకు పాల్పడుతోంది..
కబ్జాలు, భూదందాలు చేస్తోంది

ఇవన్నీ బయటపడతాయనే
తప్పుడు కేసులతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు

ఎన్ని కేసులు పెట్టుకున్నా ప్రజల తరపున
ప్రశ్నించడాన్ని ఆపబోమని స్పష్టీకరణ

'రాష్ట్రంలో ఆరుగురు సభ్యులతో కూడిన దోపిడీ ముఠా తిరుగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఈ ముఠా కంపెనీలను బ్లాక్‌మెయిల్ చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతోంది. ఈ అక్రమ దందాలు బయటపడతాయనే భయంతోనే మాపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. డైవర్షన్ పాలిటిక్స్ (పక్కదోవ రాజకీయాలు)కు పాల్పడుతున్నారు. మాపై ఎన్ని కేసులు పెట్టినా ప్రజల తరపున ప్రశ్నించడాన్ని మాత్రం మేం ఆపం. ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీల్లో భాగంగా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేసేంతవరకు వెంటాడుతూనే ఉంటాం..'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


(మిగతా 2వ పేజీలో)

## త్వరలో సర్వేయర్లు, గ్రామాధికారుల నియామకం

### అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు: పొంగులేటి



హైదరాబాద్, జనవరి 17 : రాష్ట్రంలో సర్వేయర్లు, గ్రామాధికారుల నియామకాలను త్వరలో చేపట్టనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం విధివిధానాలను తక్షణమే రూపొందించి, ఎంపిక, పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు తదితర అంశాలపై సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. గతంలో వీఆర్వో, వీఆర్ఏలుగా పనిచేసిన వారికి పరీక్ష నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్‌ను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని, అదనంగా మరో 1000 మంది సర్వేయర్ల అవసరం ఉందన్నారు. అందుకు అవసరమైన ఎంపిక ప్రక్రియకు ప్రణాళికలు రూపొందించాలని, ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులతో కూడిన జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇళ్ల నిర్మాణానికి ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేయాలని సూచించారు.



## నీటి వాటాల్లో అన్యాయం.. బీఆర్ఎస్ వైఫల్యమే!

రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



## సబ్‌ప్లాన్ నిధులు పూర్తిగా ఖర్చు చేయండి

సబ్‌ప్లాన్ సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## ఏపీ పట్ల మోదీ నిబద్ధతకు రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు: పవన్ కల్యాణ్

**విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం భారీ ప్యాకేజ**

**హర్షం వ్యక్తం చేసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**ఉక్కు పరిశ్రమ తెలుగువారికి గర్వకారణంలా నిలుస్తుందని ధీమా**



విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. వైజాగ్ స్టీల్ ప్లాంటుకు కేంద్రం ప్యాకేజీ ప్రకటించడం చాలా సంతోషకరం అని పేర్కొన్నారు. ఉక్కు పరిశ్రమను నిలబెట్టాలన్న ప్రధాని నరేంద్ర మోదీ నిబద్ధతకు ఈ ప్యాకేజి నిదర్శనమని వివరించారు. ఏపీ అభివృద్ధి పట్ల మోదీ చిత్తశుద్ధికి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. ప్యాకేజి కేవలం ఓ సంఖ్య కాదని, ఇది వేల కుటుంబాల్లో ఆశలు రేకెత్తించిందని తెలిపారు. కార్మికులు, ప్లాంట్ తో అనుబంధం ఉన్నవారు ప్లాంట్ ను నిలబెట్టుకున్నారని పవన్ వ్యాఖ్యానించారు. "ఆత్మనిర్భర్ భారత్ కల సాకారం క్రమంలో విశాఖ ఉక్కు పరిశ్రమ కూడా ఒకటి. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి ధన్యవాదాలు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో విశాఖ ఉక్కు పరిశ్రమ మనుగడ సాగించడమే కాదు... మరింత అభివృద్ధి చెందుతుంది. వికసిత్ భారత్-2047 నిర్మాణంలో తెలుగువారికి గర్వకారణంలా నిలుస్తుంది. కేంద్ర ప్యాకేజీ కేవలం ఆర్థిక పునరుద్ధరణ మాత్రమే కాదు... మన పెద్దలు త్యాగాలతో రాసిన వాగ్దానాన్ని నెరవేర్చడం. విశాఖ ఉక్కు కోసం ప్రాణ త్యాగాలు మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి" అని పవన్ పేర్కొన్నారు.

# అమల్లోకి హెచ్-1బీ వీసా కొత్త నిబంధనలు..

### భారత టెకీలకు మరింత మేలు


### హైదరాబాద్ యువకుడు సాయి వర్షిత్‌కు 8 ఏళ్ల జైలు

### వైట్‌హౌసపై దాడి యత్నం కేసు తీర్పు చెప్పిన అమెరికా కోర్టు




న్యూఢిల్లీ, జనవరి 17: అమెరికాలో హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌కు సంబంధించి కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి. ఇకపై ఎఫ్-1 వీసాలపై ఉన్న విద్యార్థులు హెచ్-1బీకి మారే ప్రక్రియ సరళతరం కానుంది. వీసా పొడిగింపు దరఖాస్తుల ప్రాసెసింగ్ ప్రక్రియ వేగవంతం కానుంది. దరఖాస్తుదారులు కొత్తగా ప్రవేశపెట్టిన ఐ-129 ఫాంను ఉపయోగించడం తప్పనిసరి చేశారు. కంపెనీలు తమ అవసరాలకు తగినట్లు నియామకాలు చేసుకొని పోటీ మార్కెట్‌లో నిలదొక్కుకొనే అవకాశం కల్పించారు. లాటరీ విధానంలో బల్క్‌గా దరఖాస్తులు సమర్పించే కంపెనీలపై కఠిన నిబంధనలు విధిస్తారు. యూనివర్సిటీలు, పరిశోధన సంస్థలు ఇకపై ఎలాంటి పరిమితి లేకుండా ఏడాది పొడవునా దరఖాస్తులు సమర్పించవచ్చు. 2023లో అమెరికా జారీ చేసిన 3,86,000 వీసాల్లో 72.3% భారతీయులే దక్కించుకున్న నేపథ్యంలో తాజా నిబంధనలు వారిపై సానుకూల ప్రభావం చూపించనున్నాయి. అలాగే హెచ్-1బీ వీసాలను అమెరికాలోనే పునరుద్ధరించే ప్రక్రియను ప్రవేశపెట్టడంతో అక్కడున్న భారతీయ టెకీలకు ప్రయోజనం చేకూరనుంది.

# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు!



### తొలి విడత ఫిబ్రవరి 13 వరకు

### 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నిర్మల

న్యూఢిల్లీ, జనవరి 17: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. ఈసారి కూడా రెండు విడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు కొనసాగనున్నాయి. రెండో విడత సమావేశాలను దాదాపు నెల రోజుల విరామం తరువాత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నారు. కాగా, మొదటి విడత సమావేశాల తొలిరోజు ఈ నెల 31న లోక్‌సభ, రాజ్యసభ ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగిస్తారు. అనంతరం మరుసటి రోజు ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2025-26కు సంబంధించి కేంద్ర వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. బడ్జెట్‌ను నిర్మల ప్రవేశపెట్టడం వరుసగా ఇది 8వసారి కావడం గమనార్హం. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో ఎన్డీయే సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ ఇదే.

# గర్భిణులకు రూ.21వేలు

### ఆరు పోషకాహార కిట్లు కూడా.. 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

### మహిళలకు నెలకు రూ.2,500.. ఢిల్లీ ఓటర్లపై బీజేపీ హామీల వర్షం

న్యూఢిల్లీ, జనవరి 17: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రజలపై బీజేపీ వరాల వర్షం కురిపిస్తోంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆకర్షణీయమైన హామీలతో బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శక్రవారం సంకల్ప్ పత్ర్ పేరిట దానిని విడుదల చేశారు. అందులో ఢిల్లీలో బీజేపీని అధికారంలోకి తీసుకువస్తే గర్భిణులకు రూ.21 వేల ఆర్థిక సాయం, ఆరు పోషకాహార కిట్లు అందిస్తామని ప్రకటించారు. వాటితో పాటు ప్రస్తుతం అందిస్తున్న మొదటి కాన్పుకు రూ.5 వేలు, రెండు కాన్పుకు రూ. 6 వేల సహాయం కొనసాగిస్తామని చెప్పారు. అలాగే మహిళా సమృద్ధి యోజన కింద మహిళలకు ప్రతినెలా రూ.2500 ఆర్థిక సాయం అందిస్తామన్నారు. రూ.500లకే ఎల్‌పీజీ సిలిండర్ అందించడంతో పాటు హెూలీ, దీపావళి పండుల సందర్భంగా ఒక్కొక్క సిలిండర్ ఉచితంగా ఇస్తామని చెప్పారు. ఇక 60 నుంచి 70 ఏళ్ల మధ్య వయసున్న వృద్ధులకు నెలకు రూ.2,500, 70 ఏళ్లు పైబడిన వారికి, దివ్యాంగులకు, వితంతువులకు నెలకు రూ.3000 వేల సాయం ఇస్తామని ప్రకటించారు. అయుష్మాన్ భారత్ అమలు చేస్తామని, దీనికి అదనంగా రూ.5 లక్షల కవరేజీ ఇస్తామని ప్రకటించారు. అటల్ క్యాంటీన్‌లను ఏర్పాటు చేసి రూ.5 లకే భోజనం అందిస్తామని ప్రకటించారు.

**ఉచితాలపై మోదీ ఏమంటారు: కేజ్రీవాల్**

ఢిల్లీ ఎన్నికల వేళ బీజేపీ ఉచిత పథకాలు ప్రకటించడంపై ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ స్పందించారు. ఆప్‌ను కాపీ కొట్టి బీజేపీ పథకాలను ప్రకటించిందని ఆయన ఆరోపించారు. కేజ్రీవాల్ ఉచితాలు ఇస్తారని బీజేపీ నన్ను విమర్శించేది, ఇప్పుడు ఆ పార్టీనే ఢిల్లీ ప్రజలకు ఉచితాలు ప్రకటించిందని మండిపడ్డారు. 'ఇంతకాలం ఉచితాలు మంచివి కావని మోదీ అన్నారు. కానీ వారి మేనిఫెస్టో ద్వారా ఇన్నాళ్లు వారు అన్నవి తప్పని తేలింది. ఉచితాలు హానికరం కాదని, మంచివేనని ప్రధాని ఇప్పుడు అంగీకరించాల'ని డిమాండ్ చేశారు. బీజేపీ మేనిఫెస్టోను అబద్ధాల కట్ట అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. మరోవైపు ఢిల్లీలో విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని కేజ్రీవాల్ ప్రకటించారు. మెట్రోలో 50 శాతం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నడిపే అన్ని ఏసీ, నాన్ ఏసీ బస్సుల్లో



మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుమని గుర్తు చేశారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ దాఖలుకు ఆఖరి రోజైన శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.

**ఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ అమలుపై సుప్రీంకోర్టు స్టే**

ఆరోగ్య పథకాల అమలు విషయమై కేంద్రంతో ఒప్పందం చేసుకోవాలంటూ ఢిల్లీ ప్రభుత్వానికి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై శుక్రవారం సుప్రీంకోర్టు స్టే విధించింది. కేంద్రం అమలు చేసే పీఎం-ఆయుష్మాన్ భారత్, ఆస్పత్రుల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ఉద్దేశించిన పీఎం-అభీం పథకాల అమలుపై జనవరి 5లోగా కేంద్రంతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకోవాలని గత నెల 24న హైకోర్టు ఆదేశించింది. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కేంద్ర పథకాలను అమలు చేస్తుండగా, ఒక్క ఢిల్లీ ప్రజలే ఆ సేవలకు ఎందుకు దూరం కావాలంటూ ఈ ఉత్తర్వులిచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ కేంద్రంతో ఎంఓయూ కుదుర్చుకోవాలని ఆదేశించింది. దీనిని సవాలు చేస్తూ ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా ధర్మాసనం స్టే ఇచ్చింది.

**ఏఐతో ఆప్ దూకుడు**

ఢిల్లీ పీఠాన్ని వరుసగా మూడోసారి దక్కించుకోవడానికి ఆమ్ ఆద్మీ పార్టీ అందివచ్చిన ప్రతి అవకాశాన్ని తన ఎన్నికల ప్రచారానికి వాడేస్తోంది. ఫిబ్రవరి 5న జరిగే ఎన్నికల కోసం అటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ, ఇటు సంప్రదాయ ప్రచారాన్ని కొనసాగిస్తూ దూసుకెళుతోంది. విపక్ష నేతలపై ఏఐ సాయంతో కామెడీ కంటెంట్‌తో వీడియోలను రూపొందించి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్న ఆ పార్టీ... మరోపక్క ర్యాలీలు, పాదయాత్రలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా బీజేపీ నేతలను లక్ష్యంగా చేసుకున్న స్పూఫ్ వీడియోలు ఆప్ ప్రచారంలో కీలకంగా మారాయి.

# రాష్ట్రంలో దోపిడీ ముఠా తిరుగుతోంది

స్పష్టం చేశారు. శుక్రవారం షాబాద్‌లో నిర్వహించిన రైతుదీక్షలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన ఆ తర్వాత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'రాష్ట్రంలో తిరుపతిరెడ్డి, కొండల్‌రెడ్డి, వేం నరేందర్‌రెడ్డి, రోహిణ్‌రెడ్డి, ఫహీం ఖురే, ఏవీ రెడ్డిలతో కూడిన అలీబాబా అర డజన్ దొంగల ముఠా తిరుగుతోంది. బ్లాక్‌మెయిళ్లు, అక్రమ వసూళ్లతో పాటు కబ్జాలు, భూ దందాలు చేస్తోంది. ఇవన్నీ బయటపడతాయనే తప్పుడు కేసులు పెడుతున్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.

**పైసా లాభం లేకుండా క్విడ్ ప్రోకో ఎక్కడిది?**

కొన్ని రోజులు కాళేశ్వరం, మరికొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్ కేసుల పేరుతో ప్రభుత్వం టైం పాస్ చేసింది. ఇప్పుడు ఫార్ములా ఈ కార్ రేసు నిర్వహణపై ఏమీ లేనటువంటి ఏసీబీ కేసును ప్రజలను డైవర్ట్ చేసేందుకు వాడుకుంటోంది. ఏసీబీ, ఈడీ విచారణలో ఎలాంటి అవినీతి లేదని స్పష్టమైంది. గ్రీన్ కో కంపెనీకి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వల్ల ఒక రూపాయి అయినా లాభం జరిగిందా? ఆ కంపెనీకి ఎలాంటి లబ్ధి చేయనప్పుడు క్విడ్ ప్రో కో అనే మాట ఎలా వర్తిస్తుంది? ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.46 కోట్లలో నయా పైసా అయినా మాకు వచ్చిందా? మాకు జైళ్లు, ప్రభుత్వ వేధింపులు కొత్తకాదు. బీజేపీ%-%కాంగ్రెస్, ఈడీ%-%ఏసీబీ కలిసి ఎన్ని కేసులు పెట్టుకున్నా..నేను ప్రజల తరపున ప్రశ్నించడాన్ని ఆపబోను. నాపై కేసుల్ని న్యాయపరంగానే ఎదుర్కొంటా. మేం గతంలో చేసిన పెట్టుబడి ప్రయత్నాల ఫలితంగానే రాష్ట్రంలో ఈ రోజు పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయి. కానీ కాంగ్రెస్ హయాంలో పైసా పెట్టుబడి రాలేదు..'అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

**కాంగ్రెస్‌వి ప్రతిచోటా మోసాలే..**

'కాంగ్రెస్ పార్టీ గెలిచిన ప్రతిచోటా మోసాలకు పాల్పడుతోంది. గ్యారంటీల పేరుతో ఓట్ల గారడీ చేస్తోంది. కర్ణాటకలో ఇప్పటికే 15 శాతం బస్సు చార్జీలను పెంచారు. ఇక్కడ స్థానిక సంస్థల ఎన్నికల కోసం రైతు భరోసా పేరుతో మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల తర్వాత భరోసాను ఎత్తేస్తారు. కాంగ్రెస్‌ను ఢిల్లీ ప్రజలు కూడా ముమ్మాటికీ తిరస్కరిస్తారు. అక్కడ ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోంది.



**రాష్ట్రంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవాలి**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే ఊరుకోం. బడుగు, బలహీన వర్గాల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటాం. సాగునీటిని అందజేయడంతో పాటు వివిధ పథకాలతో రైతులకు, వ్యవసాయానికి కేసీఆర్ చేసినంత సేవ దేశ చరిత్రలో ఎవరూ చేయలేదు. మా పార్టీకి ఆయువు పట్టుగా ఉన్న రైతన్నల కోసం ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెస్తూనే ఉంటాం. విచారణల పేరుతో పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించినా మా పోరాటం ఆపబోం..'అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## రేషన్ కార్డులు ఎంపికలో అధికారుల నిర్లక్ష్యం

### అర్హత కలిగిన వారి అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి


### రాచకొండ లింగస్వామి ఐఎన్టీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి



సంస్థాన్ నారాయణపురం జనవరి 17:( వార్త మిర్రర్) : నారాయణపురం మండల కేంద్రంలోని జనవరి 26వ తేదీన ఇవ్వబోయే రేషన్ కార్డులో రేషన్ కార్డు కావాలని అప్లికేషన్ పెట్టుకున్న వారికి అధికారుల నిర్లక్ష్య వైఖరి క్లియర్ గా కనిపిస్తుంది గతంలో తీసుకున్న అప్లికేషన్లు ఆధారంగా వారిలో సగానికి పైగా మధ్యతరగతి ఉన్నా కూడా వారు ప్రకటించిన జాబితాలో వారి పేర్లు లేకపోవడం చాలా విచారించదగ్గ విషయమని ఐఎన్టియుసి జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ లింగస్వామి అన్నారు నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీలో సుమారు 150 మంది రేషన్ కార్డులు కావాలని దరఖాస్తు చేసుకున్నారని కానీ అధికారులు 35 మందికి రేషన్ కార్డ్ ఎంక్వయిరీ కోసం జాబితా ప్రకటించడం జరిగిందని మిగిలిన వారు దిగువ మధ్యతరగతి చెందినవారు కూడా ఈ జాబితాలో లేకపోవడం చాలా విచారించదగ్గ విషయము అని వారు అన్నారు. ఈ విషయంపై మండల ఎంపీడీవో గారిని ప్రశ్నించగా రెండో విడతలో అప్లికేషన్ చేసుకోవచ్చు అని చెప్తున్నారు కానీ గత పది సంవత్సరాల నుంచి పెళ్లి చేసుకున్న జంటలు ఈసారి కూడా రేషన్ కార్డులు రాకపోతే మళ్లీ ఎప్పుడు వస్తాయని ఆందోళన చెందుతున్నారని దయచేసి స్థానిక ఎమ్మెల్యే గారు ఈ విషయంపై దృష్టి పెట్టాలని అర్హత కలిగిన పేదలకు రేషన్ కార్డులు వచ్చేలా అధికారులను ఆదేశించాలని వారు కోరారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీ ని 150 కోట్లతో

### గత ఐదేళ్ల కాలంలో అభివృద్ధి చేశాము : చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 17 : చౌటుప్పల్ మున్సిపాలిటీని 150 కోట్లతో అభివృద్ధి పదములో గత ఐదేళ్ల కాలంలో నడిపినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. చౌటుప్పల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 100 కోట్లు తీసుకొచ్చి సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం 90% నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని అన్నారు. 1,2 వార్డులలో కొంత ఎక్కువ,తక్కువ జరిగిన మున్సిపాలిటీ వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాధించడం జరిగిందని అన్నారు.55 కోట్లు మున్సిపల్ నిధులు,45 కోట్లు ఐడిడి,5 కోట్లు హెచ్ఎండిఏ నిధులతో రోడ్లు, మురికి కాలువలు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు.20 కోట్లతో అమృత్ పథకము కింద ట్యాంకుల నిర్మాణం కొనసాగుతుందని అన్నారు. 32 కోట్ల తో వంద పడకల హాస్పిటల్ నిర్మాణం,10 కోట్లతో ఇంటిగ్రేట్ మార్కెట్ నిర్మాణం,18 కోట్లతో చిన్న కొండూర్ రోడ్డు నిర్మాణం,10 కోట్లతో వలిగొండ రోడ్డు విస్తరణ కార్యక్రమము చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికే తంగడపల్లి రోడ్డు విస్తరణ పూర్తయిందని, నాగులకుంట సుందరీ కరణ పనులు కొనసాగుతున్నదని తెలియజేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంతానికి ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. చౌటుప్పల్ కు మెట్రో ట్రైన్ ను విస్తరణ పొడిగింపు కోసం ప్రతిపాదించామన్నారు. మున్సిపాలిటీ కౌన్సిలర్లు,అధికారులు,సిబ్బంది పట్టణ ప్రజలు అన్ని రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో చిత్తశుద్ధితో పట్టణ అభివృద్ధికి కృషి చేశామని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తెలియజేశారు. కరోనా సమయంలో వరదల సమయంలో ప్రతినిత్యం ప్రజలతో మమేకమై ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారమునకు శ్రమించడం జరిగిందని ఆయన వివరించారు.

## ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతున్న వారిపై మాలలు చేస్తున్న అనాగరిక దాడులు మానుకోవాలి

### ::: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 17... ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిలబడి ధైర్యంగా గొంతువిప్పి మాట్లాడుతున్న మేధావుల మీద, ప్రజా నాయకులు మీద, కళానేతల మీద సామాజిక మాధ్యమాల్లో అసభ్యపదజాలంతో దూషిస్తూ అనాగరిక దాడులు చేస్తున్న మాలలు తమ పద్ధతిని మార్చుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల ముందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగతో కలిసి ఆయన మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ న్యాయమైనది కాబట్టే లోకమంతా ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతుందని అన్నారు.వర్గీకరణ వ్యతిరేకిస్తూ సమాజంలో ఏకాకిగా నిలబడుతున్నది కేవలం మాలలు మాత్రమే అని అన్నారు.సమయం ,సందర్భం వచ్చినప్పుడు గీత గీసి న్యాయం వైపు,ధర్మం వైపు నిలబడ్డవాడే నిజమైన వీరుడిగా,మేధావిగా నిలబడుతారని ఇప్పుడు అలాంటి పాత్రనే డా. పృథ్వీరాజ్ యాదవ్,తెలంగాణ విఠల్, విమలక్క , డా.దరువు అంజన్న, సయ్యద్ ఇస్మాయిల్, నల్గొండ గద్దర్ , రేలారే గంగ,తీన్మార్ మల్లన్న వంటి నాయకులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,జయప్రకాష్ నారాయణ,ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు, కె.శ్రీనివాస్, నందిని సిధారెడ్డి, దేశపతి శ్రీనివాస్,వి. ప్రకాశ్ వంటి మేధావులు పోషిస్తున్నారని అన్నారు.వారి నిబద్ధతకు,వారి ధైర్యానికి మాదిగ జాతి అలాగే సమాజం జేజేలు పలుకుతుందని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో మా వర్గం వారి పై బూతులు మాట్లాడుతూ,వారి కుటుంబ సభ్యులను దుషిస్తు , వారి వ్యక్తిత్వాలను కించపరుస్తూ అనాగరిక పద్ధతుల్లో దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు. బుద్ధి, జ్ఞానం ఉంటే ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకించాలో చర్చ పెట్టి లని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ ఎందుకు అవసరం లేదో అందరిని పిలిచి సమావేశాలు పెట్టి చర్చ చేయండి. అంబేద్కర్ మార్గంలో ఆలోచించండి.మాల కులంలో అంబేద్కర్ వాదులు పెరగాల్సిన స్థానంలో అల్లరి మూకలు పెరుగుతున్నారు.దీనికి పూర్తి బాధ్యత మాల మేధావులు, మాల ఉద్యమ నాయకులే వహించాలన్నారు. ఇకనైనా ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే మాలలు తమ తీరును మార్చుకోవాలని కోరుతున్నామని తెలిపారు.

మంద కృష్ణ మాదిగ తన నాయకత్వం మాదిగ ప్రజలకు సామాజిక విలువలు నేర్పి నిర్మాణాత్మకంగా ముందుకు నడుపుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా తెలంగాణ అధ్యక్షులు ఇనుముల అనీల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రొట్టెల సునీల్ మాదిగ, ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు సామ్రాట్ అజయ్ మాదిగ,హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు ఆదిత్య మాదిగ,బొల్లికొండ వేణు మాదిగ,నర్వ దాసు మాదిగ,మంద అనీల్ మాదిగ, వంశీ మాదిగ,ప్రదీప్ మాదిగ,సైదులు మాదిగ,హరి ప్రసాద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సగరులు ఎన్నికలలో పోటీ చేసేందుకు సమాయత్తం కావాలి

### మెదక్ జిల్లా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సగర పిలుపు

వార్త మిర్రర్ జిల్లా ప్రతినిధి (గణేష్ సాగర్) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు సగరులు సమాయత్తం కావాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా సగర సంఘం కార్యవర్గ విస్తరణ సమావేశం శుక్రవారం ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం సమీపంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు సంధిలా సాయిలు సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శేఖర్ సగర మాట్లాడుతూ రాజకీయంగా ముందడుగు వేయనంత కాలం ఆర్థికంగా వెనుకబాటుకు లోనవుతూనే ఉంటామని తెలిపారు. రాజకీయంలో మొదటి అడుగు స్థానిక సంస్థల ఎన్నికలేనని, సగరులు ఉన్న ప్రతి గ్రామంలో వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా తప్పకుండా పోటీ చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు సగరులు ఉన్న గ్రామాలలో సగరులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులకు అవకాశం కల్పించే పార్టీలకే భవిష్యత్తులో తమ మద్దతు ఉంటుందని, తమను విస్మరించే పార్టీలను భవిష్యత్తులో ఓడించడానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. జిల్లాలో 21 మంది తో కార్యవర్గ విస్తరణ చేపట్టారు. అనంతరం సగర సంఘం రాష్ట్ర కమిటీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తాత్రేయ సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లు బంగారి ఆంజనేయులు





సగర, రవి సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర, కోశాధికారి బాలకిషన్ సగర తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ గారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం

### గ్రామ ప్రజలకు ఉచిత ఫ్రీజర్ బాక్స్ సేవలు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజల కొరకు కీ.శే కర్నె శివలీల జంగప్ప గార్ల జ్ఞాపకార్థంగా, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ రూ.60 వేల రూపాయల విలువైన ఫ్రీజర్ బాక్స్ ను గ్రామానికి చెందిన శిరీష ఫౌండేషన్ నిర్వహకులు చెర్క కిరణ్ కుమార్ గారికి వితరణ చేశారు.అట్టి ఫ్రీజర్ బాక్స్ ను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,గ్రామస్తులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా శిరీష ఫౌండేషన్ నిర్వాహకులు చెర్క కిరణ్ మాట్లాడుతూ మన గ్రామం కోసం ఏది అడిగినా అరక్షణం కూడా ఆలోచించకుండా సేవలందిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ అన్న గారికి గ్రామ ప్రజలందరూ ఎల్లప్పుడూ కృతజ్ఞతా భావంతో ఉంటారని తెలిపారు.ఫ్రీజర్ బాక్స్ ద్వారా గ్రామంలో మరణించిన ప్రతి నిరుపేద కుటుంబానికి పరోక్షంగా ఐదువేల రూపాయలను సహకరించి నట్టేనని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సికీలమెట్ల శ్రీహరి, రాచకొండ రవీంద్ర చారి, శ్రీరాములు నర్సింహ్మా,పాశం కృష్ణ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,లారీ బిక్షం,గుండమల్ల సతీష్ కుమార్, ఉప్పల శ్రీను,ఎడ్ల సత్తయ్య,రాసాల వేంకటేష్ ,చిలువేరు శంకర్,పేరా రమేష్,చిలువేరు వెంకులు, అబ్బనగోని వంశీ, బకారం శ్రీను,చింతకింది ఉషామ్మ,చిలువేరు శేఖర్,లింగస్వామి, పాత్రికేయులు సోమన బోయిన కృష్ణ కుమార్, శికిలమెట్ల ప్రభాకర్, చింతకింది సుధాకర్,మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మీ, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### మన ఊరు మన ఎమ్మెల్యేలో ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ, జనవరి 17:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ నిర్వహిస్తున్న మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాడుగులపల్లి మండల పరిధిలోని పాములపాడు , పోరెడ్డి గూడెం, చిరుమర్తి, అగమోత్కూర్, గుర్రప్ప గూడెం, భీమనపల్లి, కల్వల పాలెం, బొమ్మకల్, సీత్య తండా, తోపుచర్ల, ఇస్కబాయి గూడెం, గంద్రవానిగూడెం, కుక్కడం గ్రామాలలో పర్యటించి ప్రజలను, నాయకులను కలసి గ్రామ సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామాలలోని సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల అభివృద్ధి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలతో పాటు జనవరి 26 నుంచి అమలు చేస్తున్న రైతు భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు పథకాలను,ప్రతిఒక్కరికీ అందించే లక్ష్యంగా, కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ , తెలంగాణలో కొనసాగుతున్న ప్రజా పాలనలో ప్రభుత్వం నుంచి ఇస్తున్న పథకాలను, సంక్షేమ ఫలాలను నిరుపేదలకు , అసలైన లబ్దిదారులకు అందించాలనే లక్ష్యంతో, గతంలో జరిగిన పొరపాట్లను మరలా జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న కార్యక్రమమే మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామానికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ సంక్షేమాలను ప్రజలకు నేరుగా అందించడంతో పాటు ప్రతీ గ్రామంలో రిటైర్ ఉద్యోగులు, సీనియర్ నాయకులు, చదువుకునే యువత, బిఎల్ఆర్ బ్రదర్స్, గ్రామ సమస్యలు, అభివృద్ధిపై అవగాహన ఉన్న కార్యకర్తలతో కలిపి గ్రామ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీ ద్వారా గ్రామ సమస్యలు, గ్రామ అభివృద్ధికి కావాల్సిన అవసరాలు తెలుసుకొని , ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమం పథకాలు నిరుపేదలకు అందే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజల్లో చైతన్యం వచ్చే విధంగా గ్రామాలలో ఐకమత్యం పెరిగే విధంగా ఉండాలనే ఉద్దేశంతో కుల మతాలకు, పార్టీలకతీతంగా ఈ గ్రామ అభ్రుద్ధి కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కమిటీలోని సభ్యులు ఎవరైనా నిరుపేదల కోసం పనిచేయకున్నా , గ్రామ అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోకున్నా వారిని కమిటీ నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. సంక్షేమం విషయంలో ఎవ్వరూ రాజకీయ విబేధాలు చూపకుండా నిరుపేదలను గుర్తించి వారికి సంక్షేమ పథకాలను అందించాలన్నారు. అన్ని కులాలు, మతాలు, అన్ని పార్టీల వారు కలసి గెలిపిస్తేనే 50 వేల మెజారిటీతో గెలిచి స్థానంలో ఉన్నానన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రానున్న 4 సంవత్సరాల పదవీ కాలంలో ప్రతీ గ్రామం, ప్రతీ కుటుంబం అభివృద్ధి చెందే విధంగా పనిచేయడమే లక్ష్యమని అన్నారు. బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈశ్వర బంధం కార్యక్రమం కూడా రానున్న మహా శివరాత్రి నుంచి ప్రారంభమవుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మీ, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మందమర్రి జనవరి 17: వార్త మిర్రర్ ప్రతినిధి : ఫీల్డ్ అసిస్టెంట్లను వీఆర్వోలు, విఆర్ఎల్ గా నియమించాలని ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షులు నక్క రాజన్న, ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుక్కే భూమ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫీల్డ్ అసిస్టెంట్లను రెవెన్యూ అటాచ్డ్ కు భూ భారత్ చట్టానికి అనుబంధంగా వీఆర్వోలు, విఆర్ఎలు గా నియమించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లను మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొనసాగించాలని తెలిపారు. వేతనాలు లేక గత 19 సంవత్సరాల నుండి ఫీల్డ్ అసిస్టెంట్ గా సుమారు 7650 మంది ఒక పూట తింటూ మరో పూట పస్తులు ఉండే పరిస్థితి ఉందని అన్నారు. 12769 గ్రామపంచాయతీలు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టంగా ధరణి స్థానంలో ఏర్పాటు చేస్తున్న భూ భారతి చట్టంకు అనుబంధ అర్హతలు బట్టి వీఆర్ఏగా ఎంపిక చేయాలని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లను రెవిన్యూ చట్టంలో పొందుపరచాలని, తమ సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘ నాయకులు గ్రామపంచాయతీలో రైతు భూములను అభివృద్ధి పనులు చేయుట, ఎన్నో పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. రోజురోజుకు నిత్యావసర సరుకులో ధరలు పెరుగుతూ, పిల్లల ఫీజులు పెరుగుతూ, దిక్కు లేని స్థితిలో ఉన్నామన్నారు. ఉద్యోగ భద్రత 47 79 జీవో రద్దు చేయాలని, గత ప్రభుత్వం జీవోను తీసుకురావడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని, జీతాలను పెంచుతామని చెప్పడం జరిగిందని తెలిపారు. 11600 జీతం సరిపోవటం లేదని నిత్య అవసరాల ధరలు పెరగడం వలన ఫీల్డ్ అసిస్టెంట్లకు 26000 జీతం పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో 2006లో కాంగ్రెస్ ప్రభుత్వం మాహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నెలకు రూ 1200 నుండి పని చేస్తూ, 19 సంవత్సరాలు చేసిన ఉద్యోగ భద్రత, కనీస వేతనం 26000 జీతం ఇవ్వాలని, డిమాండ్ చేశారు. రెండు నెలల నుండి వేతనాలు లేవని, ప్రభుత్వ ఉద్యోగాల మాదిరిగా కాంట్రాక్ట్ ఉద్యోగాల్లో మాదిరిగా ఒకటవ తేదీ జీతాలు అందిస్తామని చెప్పినప్పటికీ రెండు నెలల వేతనాలు రాక పండుగ ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, 2600 జీతం పెంచాలని, హెల్త్ కార్డు ఇవ్వాలని, 4779 జీవోను రద్దు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా కోశాధికారి వేణు, జిల్లా ప్రసార కార్యదర్శి కొల్లూరి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు ఈ శంకర్, రేగుంట్ల సతీష్, శ్రీనివాస్, మల్లేష్, సలహాదారులు రజిని స్వామి, చిట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.



### ఎన్ ఎస్ పి ఎల్ సీజన్- 4 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు బహుమతుల ప్రధాన ప్రధానోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.!

**ఎస్ ఎన్ పి ఎల్ వ్యవస్థాపక అధ్యక్షులు- ఉప్పల నాగరాజు**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్- 4 క్రికెట్ టోర్నమెంట్స్, సెమీఫైనల్, ఫైనల్ క్రీడలు, ముగింపు బహుమతుల ప్రధానోత్సవం శని వారం సాయంత్రం 3: 30 నిమిషాలకు జరిగే కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు, ఎస్ ఎన్ పి ఎల్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆర్గనైజర్ ఉప్పల నాగరాజు ఈ బహుమతుల ప్రధానోత్సవానికి మును గోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా క్రీడాకారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు రాజన్న అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు,



### బహుజన వర్గాల పక్షాన పోరాడుతున్న కవితక్క : అండోజు శంకరాచారి

వార్త మిర్రర్, మునుగోడు : మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి అన్నివర్గాలను నిరాశ పరచిన కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేస్తున్న బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెంట తెలంగాణ సమాజం బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు అందోజు శంకరా చారి. శుక్రవారం ఉదయం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుపై ఇందిరాపార్కు వద్ద చేసిన ధర్నా విజయవంతం అయిన సందర్భంగా బీసీ సమాజం తరపున కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ అన్ని వర్గాల ప్రజల తరఫున పోరాటాలకు నాయకత్వం వహించి మళ్ళీ కెసిఅర్ గారి సంక్షేమ పాలనను తీసుకురావాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ ల వాటా తెలకపోతే ఎన్నికలు జరగనివ్వమని, గ్రామ గ్రామాన పెద్దఎత్తున లడాయికి సిద్ధమని అన్నారు. కవిత ని కలిసిన వారిలో మునుగోడు నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు కత్తుల పద్మ యాదవ్, పోకల ఎలిజబెత్, గండు నాగేంద్రబాబు, పూదరి కృష్ణ, వేముడాల రాణి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



### పదవీ విరమణ వయస్సు పెంపు ప్రతిపాదన తగదు బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్

మిర్యాలగూడ నవభూమి, జనవరి 17:-( వార్త మిర్రర్) రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోధ్ దశరథ్ నాయక్ కోరారు. గురువారం మాట్లాడుతూ 58 ఏండ్లు వున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల పదవీ విరమణ 61 సంవత్సరాలకు గత ప్రభుత్వం పెంచిందని మరో మారు 2నుండి 4సంవత్సారాలు పెంచాలనే ప్రతిపాదన చేయడం సరైంది కాదన్నారు. ఉద్యోగి పదవీ విరమణ వయస్సు పెంపు కోరడం లేదని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వయస్సు పెంపు సరైంది కాదన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం చూస్తున్నారని ఈ తరుణంలో వయస్సు పెంచి నిరుద్యోగులను ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయడాన్ని బంజారా ఉద్యోగుల సంఘం వ్యతిరేకిస్తోందన్నారు. వయస్సు పెంపు విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం చేస్తుందని అనుకోవడం లేదని ప్రతిపాదించిన ప్రభుత్వ ప్రతిపాదనను తిప్పికొట్టాలన్నారు. సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కో కన్వీనర్లు నాగేశ్వర్రావు, తుకారాం, మాత్రు, తిరుపతి పాల్గొన్నారు.

### అర్హులకు సంక్షేమ పథకాలను అందించాలి : ఎంపీడీఓ రాజేశ్వర్ -

మందమర్రి జనవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేలా చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ కోరారు. మండలంలోని చిర్రకుంట గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల సర్వే ను పరిశీలించి మాట్లాడారు. అదికారులు సర్వేను పారదర్శకంగా చేపట్టి అర్హులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వీరేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాం చందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కామెర బాలయ్య, ఓదెల సంపత్ రావు, దుర్గం సుధాకర్, లు పాల్గొన్నారు.



### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కీ,శే పల్లెర్ల మైసయ్య కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు -జనగాం పాండు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌస్ నగర్ గ్రామానికి చెందిన పల్లెర్ల మైసయ్య మరణించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కీ,శే పల్లెర్ల మైసయ్య కుటుంబాన్ని పరామ ర్శించారు, మనో ధైర్యంగా ఉండాలని పార్టీ మీకు అండగా ఉంటుందని తెలిపారు, మాజీ సర్పంచ్ ఈర్ల కృష్ణయ్య సహకారంతో ఆ కుటుంబానికి తక్షణ సహాయం కింద 5000/వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. బిఆర్ఎస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్,మాజీ సర్పంచ్ ఈర్ల కృష్ణ ముదిరాజ్, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాశం రాంరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ సాయిరెడ్డి పోషిరెడ్డి,నల్లమాస దానయ్య,భూషబోయిన సిద్దులు యాదవ్, నల్లమాస కుమార్ గౌడ్,బల్గురి యాదిరెడ్డి,వెంకటేష్ పాపిరెడ్డి, భూషబోయిన కిష్టయ్య, పల్లెర్ల మంగి కిష్టయ్య నర్సింహా, పల్లెర్ల నరేష్, జనగాం మహేష్ తదితరులు పాల్గొన్నారు

# సమాజంలో వింత వ్యాపారం

**వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్)**
**జనవరి 17**

"వ్యాపారం" అంటే వ్యాపకానికి ఒక ఆకారం,
ఆకారంలేని సహకారాలపై ఎందుకు వింత వ్యాపారం?
కూర్చుంటే వ్యాపారం, నీడ అడిగితే వ్యాపారం,
మాట్లాడితే వ్యాపారం, మలవిసర్జనపై వ్యాపారం.

ఈ రోజు గుక్కెడు నీళ్లు అడిగితే లేవనే గ్రహచారం,
ఇదేనా మన పూర్వీకులు నేర్పిన ఆచారం?
మనిషి జీవిత ధ్యేయమే కదా సహకారం,
మరి ఏమిటి ఇక్కడ విస్తరిస్తున్న సదాచారం?

ఫల ఆహారం ఇచ్చి పుచ్చుకునేది వ్యాపారం,
ప్రతిఫలం ఆశించకుండా చేసేదే వ్యవహారం.
మనిషి బలహీనతలపై ఎందుకు వ్యాపారం?
కనిపించని శూన్యానికి ఇస్తారెందుకు ఆకారం?

ఫలం లేకుండానే చేస్తున్నారు వ్యాపారం,
కడుపు నింపుతాయా కాగితాల ధనాగారం?
రేపు ఏమి తింటారయ్యా మీరు ఫలాహారం?
ఏమిటి ఈ వింత పోకడల ధన సమాహారం?

బుక్కెడు బువ్వ అడుగుతే దొరికింది పూర్వం,
గుక్కెడు నీళ్లు
అడిగితే ఎందుకు
నిర్దాక్షిణ్యం?
అధికంగా దాచకు
దోచుకునే దమ్మిడి
ద్రవ్యం,
కలిసికట్టుగా
జీవిస్తేనే రేపు
కలగును భోజ్యం.



తిరుమల శంకర్




# జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో ప్రతి గ్రామంలో 25 మందికి ఉపాధి హామీల పనులను కల్పించాలి

మిర్యాలగూడ జనవరి 17:- (వార్త మిర్రర్) : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2023 - 24 సంవత్సరానికి సోషల్ ఆడిట్ ప్రారంభించనున్నందున రికార్డులు సిద్ధం చేయాలని ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ కోరారు. శుక్రవారం స్థానిక జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుడ్ గవర్నెన్స్ రికార్డులు అప్డేట్ చేయాలని ప్రతి గ్రామంలో ప్రతిరోజు కనీసం 25 మందికి ఉపాధి హామీ పనులు కల్పించాలని, ప్రతి గ్రామపంచాయతీ నర్సరీలో విత్తనాలు నాటించాలనికోరారు. జాబ్ కార్డులకు ఇంకా ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు అనుసంధానం చేయని వాటికి చేయించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి ఎపిడి బాలకృష్ణ, ఎపిఓ కళావతి, ఇసి పురుషోత్తం, దుర్గం శ్రీనివాస్, బాలు, రాజేశ్వరి, రేణుక, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## ఎస్ఐగా పదోన్నతి పొందిన కడ్తాల్ ఏఎస్ఐ నిరంజన్ ను సన్మానించిన దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ వార్త మిర్రర్ ప్రతినిధి:- కడ్తాల్ మండల పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న నిరంజన్ కు ఎస్సై గా ప్రమోషన్ రావడం చాలా సంతోషకరంగా ఉందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక నాయకులతో కలిసి నిరంజన్ కు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ తులసి రా నాయక్ మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ శారద పాండు మాజీ డైరె క్టర్ లాయక్ ఆలీ నాయకులు మంగళపల్లి నరసింహ శ్రీను లక్ష్మణ్ రమేష్ సుదర్శన్ చిన్న నాయకులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందేలా కృషి చేయాలి
### బీజేపీ మండల అధ్యక్షుడు కే.రాజేందర్ గౌడ్

కల్వకుర్తి ఊర్కొండ వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండల భారతీయ జనతా పార్టీ ఊర్కొండ మండల అధ్యక్షులు కే.రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ రోజు మండలంలో గల 16 గ్రామ పంచాయతీల కొత్త రేషన్ కార్డులు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు.వారిలో ఎంత మందికి రేషన్ కార్డులు జారీ చేయబడ్డాయి. ఈ విషయంలో రాజకీయపరంగా ఎలాంటి అవకతవకలు లేకుండా లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేయడం జరిగింది. వివిధ ప్రాంతాలలో వారి వివరాలు గ్రామ పంచాయతీల వారీగా ఇవ్వగలరని కోరినైనది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కే.రాజేంద్ర గౌడ్ అదేవిధంగా ఆర్ఎంపి డాక్టర్ పరశురాములు, వెంకటేష్,శివుడు, రవీందర్, సందీప్, పూర్ణ దీప్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## సమరసత క్యాలెండర్ ఆవిష్కరణ


వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 17 : సామాజిక సమరసత వేదిక జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక గీత గ్రంథాలయంలో శుక్రవారం సమరసత క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ మాట్లాడుతూ రాణి అహల్యాబాయ్ హెూల్కర్ త్రి శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సామాజిక సమసరసత వేదిక ఆధ్వర్యంలో సమరసత మూర్తుల చిత్రాలతో కూడిన క్యాలెండర్ ను రూపొందించడం జరిగిందన్నారు. సమాజంలోని అన్ని కులాలు, వర్గాల మధ్య సామరస్యాన్ని సాధించడంలో విశేష కృషిచేసిన వ్యక్తుల జీవితాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధుడు, దయానంద సరస్వతి, స్వామి వివేకానంద, సావిత్రిబాయి పూలే, సంత్ రవిదాస్ లాంటి సంఘసంస్కర్తల జీవిత చరిత్రను నేటితరం కు అందించి తద్వారా సమాజంలో సమరసత భావాన్ని పెంపొందించడం కోసం సమరసత వేదిక ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుతోట వెంకటరమణారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు కనికరం లచ్చన్న, అధ్యక్షులు చిట్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి భూమారెడ్డి, కన్వీనర్ సంపూర్ణ చారి, సూర్యనారాయణ, పురుషోత్తం, మహిపాల్ రెడ్డి, తోగిటి గంగాధర్, శ్రీనివాస్, బెక్కం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డికి సన్మానం



వార్త మిర్రర్ రాయికల్(తిరుమల శంకర్) జనవరి 17 : బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగా రెడ్డి ని జాతీయ పసుపు బోర్డు మొదటి చైర్మన్ గా నియమితులైన సందర్భంగా వారిని శుక్రవారం రోజున నిజామాబాద్ లో కలిసి శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ జగిత్యాల నియోజకవర్గ నాయకులు పడాల తిరుపతి.

## తెలంగాణ ప్రజలకు ఒకేసారి నాలుగు పథకాలు అమలుకు ప్రభుత్వం సిద్ధం.!
### ::: కాంగ్రెస్ నేత ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : తెలంగాణ రాష్ట్రంలో పథకాల జాతర కొనసాగబోతుందని, ఒకేసారి నాలుగు పథకాలు అమలు కాబోతున్నాయని అన్నారు, కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు సన్నాహాలు ప్రారంభించిందని అన్నారు, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 వంట గ్యాస్ సిలిండర్, ఫ్రీ కరెంటు, ఆరోగ్యశ్రీ సహాయం 10 లక్షలకు పెంపు తదితర వాటిని అమలు చేసిన ప్రభుత్వం రైతులకు రుణమాఫీ సైతం చేసింది అన్నారు, అయితే మరికొన్ని పథకాలను క్షేత్రస్థాయిలో ప్రారంభించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు, త్వరలో మరో నాలుగు కొత్త పథకాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు, ఈనెల 26 నుంచి తెలంగాణలో రెండో విడత సంక్షేమ పథకాల జాతర మొదలవుతుందని అన్నారు ఉప్పల లింగస్వామి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.. నాలుగు పథకాలు అమల్లోకి వస్తాయని అన్నారు లబ్ధిదారుల ఎంపికను యుద్ధ ప్రాతిపదికన మొదలుపెట్టింది తెలంగాణ ప్రభుత్వం అన్నారు, క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామసభల్లో చర్చించి ఆ తర్వాతే అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని అన్నారు కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు కీర్తి కుమార్‌బాబుకు అండగా డిజెఎస్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 17.... కీర్తి కుమార్ బాబు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఘట్కేసర్ కు వెళ్లి తిరిగి రిటర్న్ వచ్చే సమయంలో మేడిపల్లి దగ్గర హెల్మెట్ తలకు పెట్టుకోకపోవడం వలన బైక్ స్కిడ్ అయి తలకు బలమైన తీవ్రమైన గాయాల య్యాయి. ఎమర్జెన్సీ నిమ్స్ హాస్పటల్ కు తీసుకువెల్ల గా ఈ వ్యక్తికి బలమైన దెబ్బలు తగిలాయని నిమ్స్ హాస్పిటల్లో డాక్టర్లు తెలిపారు. ఈ ఆ వ్యక్తికి తలకు సర్జరీ చేయాలి రూ. 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. ఈ విషయం తెలుసుకున్న దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిడిచెట్టి చంద్రమౌళి వారి బృందంతో కలిసి నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి హాస్పిటల్ అధికారులతో మాట్లాడి అడ్మిట్ చేయడం జరిగింది. ఈ విషయాన్ని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రితో మాట్లాడి వారి బాధిత కుటుంబానికి రెండు లక్షల 50 వేల రూపాయల ఇప్పించడం జరిగింది. హాస్పిటల్ కు ఎల్ ఓ సి ఇచ్చిన సందర్భంగా మంత్రి ని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి, ప్రధాన కార్యదర్శి పిడిశెట్టి చంద్రమౌళి చేతులతో శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన నాయకులు బీసీ సంఘ రాష్ట్ర నాయకులు ఎదునూరి సంపత్, టీజేఎస్ కార్యదర్శి బావుండ్ల పల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.






## షాబాద్‌లో కేటీఆర్‌ను కలిసిన శంషాబాద్ బిఆర్ఎస్ నేతలు..

వార్త మిర్రర్ శంషాబాద్ : షాబాద్ లో నిర్వహించిన రైతు దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డికి శంషాబాద్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్, మల్కారం డిసిసిబి డైరెక్టర్ బుర్కుంట సతీష్,మోహన్ రావు, కొన్న మొల్ల శ్రీనివాస్, హనుమంతు ముదిరాజ్, రాచమల్ల రమేష్, గుంటి చరణ్ కిరణ్, మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం
### మాజీ సర్పంచ్ రాజు నాయక్,రాజేందర్ నాయక్

సంస్థాన్ నారాయణపురం, జనవరి17:( వార్త మిర్రర్) : సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని మర్రి బావి తండా గ్రామపంచాయతీకి చెందిన మెగావత్ పకీర నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో వారి కుటుంబానికి అండగా మేము ఉంటాం అని చెప్పి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నిత్యవసర సరుకులు 50కె కిలోల బియ్యం అందజేసిన మర్రి బావి తండ మాజీ సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సబవత్ రాజేందర్ నాయక్.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### మాతా శిశు సంరక్షణ,క్యాజువాలిటీని, డయాలసిస్ విభాగాలను తనిఖీ చేసిన కలెక్టర్




దేవరకొండ జనవరి 17 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఐలా త్రిపాఠి శుక్రవారం దేవరకొండ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని మాతా శిశు సంరక్షణ విభాగాన్ని, క్యాజువాలిటీని, డయాలసిస్ విభాగాలను తనిఖీ చేశారు. అక్కడ సౌకర్యాలు, రోగుల వివరాలను సూపరింటెండెంట్ బి. మంగ్య నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఆసుపత్రికి వస్తున్న రోగుల వివరాలను అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన రోగులతో ముఖాముఖి మాట్లాడి సమయానికి వైద్యులు ఆసుపత్రికి వస్తున్నారా..ఎవరైనా మిమ్మల్ని వైద్యం కోసం డబ్బులు అడుగుతున్నారా..వైద్య చికిత్సలు ఎలా అందిస్తున్నారుని ఆరా తీశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ మంగ్య నాయక్ వైద్యులతో మాట్లాడుతూ.. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా..ఏమైనా సమస్యలు ఉన్నాయా.. అని అడిగారు. దీంతో నీటి సమస్య ఉందని సూపరింటెండెంట్ జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో పాటు రాత్రి సమయాల్లో కొంతమంది మద్యం తాగి ఆసుపత్రికి వస్తున్నారని, అందువల్ల ఆస్పత్రి ఆవరణలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా, పోలీసు అధికారులతో మాట్లాడి పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అంతేకాక ఆసుపత్రిలో నెలకొన్న నీటి సమస్యను తక్షణమే తీర్చాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య ఎలా ఉందని, డాక్టర్ల పనితీరు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ ప్రాంతంలో గిరిజనులు ఎక్కువగా ఉంటారని, వారందరికీ మంచి వైద్య సేవలు అందించాలని ముఖ్యంగా దేవరకొండ పరిధిలో మాత, శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రిలోకి పశువులు, జంతువుల వంటివి రాకుండా గేటు వద్ద పశువుల ట్రాప్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ దేవరకొండ మున్సిపల్ పరిధిలోని తాటికల్ రోడ్ లో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే ఎలా చేస్తున్నారని సర్వే బృందాలతో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన మేరకు నూతన రేషన్ కార్డులకు అర్హత ఉన్న వాటిని ఎంపిక చేయాలని, ప్రత్యేకించి అర్హత జాబితా తయారులో ఆదాయం ఇతర అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని అర్హులైన వారిని మాత్రమే ఎంపిక చేసే విధంగా చూడాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. వారి వెంట దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్ బి.మంగ్య నాయక్, ఆర్డీవో రమణారెడ్డి తహసిల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ తదితరులు ఉన్నారు.




## మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ఎన్ వి ఆర్ క్రికెట్ పోటీల్లో సిబికె జట్టు విజేత
### బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ జనవరి 17:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో గత ఆరు రోజులుగా ఎన్వీఆర్ క్రికెట్ కప్ నియోజవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నూకల వేణన్న మిత్ర బృందం ద్వారా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టోర్నమెంట్లో భాగంగా శుక్రవారం ఫైనల్లో సిబికె, ఎన్వీఆర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఇరుజట్లు పోటాపోటీగా ఆడి చివరికి సిబికె జట్టు విజేతగా నిలిచారు. ముఖ్య అతిథులు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ విజేతలకు బహుమానాలు అందజేశారు. గుమ్మిత వెంకట్రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు నవీన్రెడ్డి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్లను వారి సొంత ఖర్చుతో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎన్వీఆర్ ఫౌండేషన్ అధినేత నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ , కౌన్సిలర్లు ఎల్.రవి నాయక్, క్రికెటర్ ఎండీ. జానీపాషా, ముదిరెడ్డి నర్సిరెడ్డి , ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ డి.ధర్మా నాయక్, ఇన్చార్జీలు ధీరవత్ రమేష్ నాయక్ , ఆంగోత్ చక్రినాయక్ , కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, ఎన్వీఆర్ ఫౌండేషన్ సభ్యులు ఆడోత్ అశోక్ నాయక్ , గడగోజు ఆశోకచారి, గుడిపాటి కృష్ణ , ఏం.అనిల్ కుమార్ , ధనావత్ నాగు నాయక్ , దాసరి భీమేష్ , కొమ్ముకోటి , ఎస్కె.మస్తాన్ , సింగం శ్రీధర్ , నాయిని లక్ష్మ ణ్, ప్రశాంత్ , మహేష్ ,గని , నాని , రవి , నవీన్ , రమేష్ , రేవంత్ , మనోజ్ , శేక్.రియాజ్ , మనీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.